జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 21 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 6

# అయోధ్య నుంచి బాలరాముడు పంచలోహా విగ్రహం

- రామదాసు ధ్యాన మందిరం లో ప్రత్యేక పూజలు



**నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రజా జ్యోతి** :ఓ భక్తుడు బాల రాముడు పంచలోహా విగ్రహం తో భక్తరామదాసు ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైద్రాబాద్ కు చెందిన శ్రీనివాసశర్మ అనే భక్తుడు అయోధ్య లోని తెలుగు భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమం ను నిర్వహిస్తున్నారు. అదే విధంగా ఈ క్రమంలోనే ప్రచార నిమ్మిత్తం దేశంలో పలు దేవాలయాలను సందర్శిస్తున్నారు. నేలకొండపల్లిలోని రామదాసు పుట్టిన గడ్డ పై ఉన్న కాంస్య విగ్రహం మాదిరిగానే అయోధ్య లో ఏర్పాటు చేయించేందుకు విగ్రహం ను పరిశీలించేందుకు వచ్చారు. అయోధ్య నుంచి 27 కిలోల బాల రాముడు మిగతా 2 లో...



# విద్య, వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- రూ.1.83 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం
- రూ.40 లక్షలతో కమ్యూనిటీ హాల్ కి శంకుస్థాపన, రూ.1.43 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**సత్తుపల్లి ఆగస్టు20(ప్రజాజ్యోతి )** ప్రజారోగ్యం, విద్యారంగాల బలోపేతానికి తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యమిస్తోందని,తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 1.83 కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, పట్టణ పేదలకు నాణ్యమైన ఉచిత ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఎన్టీఆర్ నగర్ లో రూ. 1.43 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.అలాగే శివసాయి నగర్ లో రూ. 40 లక్షల నిధులతో నిర్మించనున్న మల్టీపర్పస్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. స్థానిక ప్రజల సామాజిక కార్యకలాపాలకు మిగతా 2 లో...

# జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ కేసులను పరిష్కరించేలా దృష్టి సారించాలి

- పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సెప్టెంబర్ 12 న జాతీయ లోక్ అదాలత్ ను దృష్టిలో ఉంచుకుని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న రాజీ పడదగిన కేసులను గుర్తించి, సంబంధిత పక్షాలతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను ఆదేశించారు.గురువారం పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫిరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులతో పాటు రాజీకి అవకాశం ఉన్న కేసులను ఇరుపక్షాల సమ్మతితో స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.పోలీస్ అధికారులు తమ పరిధిలోని కేసులను సమీక్షించి, లోక్ అదాలత్ కు పంపించేందుకు అర్హత ఉన్న కేసులను గుర్తించాలని సూచించార.సంబంధిత ఫిర్యాదు దారులు, నిందితులు మరియు ఇతర పక్షాలకు లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.పెండింగ్ కేసుల పరిష్కారంలో న్యాయ సేవా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ మహేష్, నరసింహారావు, సిఐ సర్వయ్య పాల్గొన్నారు.

# సుడానిధులతో డ్రైనేజీ పనులు ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మంలోని 42వ డివిజన్ నిజాంపేట, మోమినాన్ బజార్లో రూ.95 లక్షల సుడా నిధులతో నిర్మాణం చేపట్టనున్న సిసి రోడ్లు,డ్రైనేజీ పనులను గురువారం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానికులు సహకరించాలని కోరారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు సమన్వయంతో మిగతా 2 లో...

# దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో తెలంగాణ సమస్యలపై మంత్రి తుమ్మల వినతులు




**ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి ) ఆగస్ట్: 20:** మహాబలిపురంలో గురువారం జరిగిన 31వ దక్షిణాది రాష్ట్రాల మండలి (Southern Zonal Council) సమావేశంలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణకు సంబంధించిన పలు సమస్యలను ప్రస్తావించారు. వాటి పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడులకు మంత్రి తుమ్మల పలు వినతిపత్రాలను సమర్పించారు.ముఖ్యంగా భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ లోని ఏటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 19 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్ లో ఉండటంతో పరిపాలనాపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని తుమ్మల పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ జిల్లా కేంద్రం సుమారు 282 కిలోమీటర్ల దూరంలో ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కేవలం 40 కిలోమీటర్ల

మిగతా 2 లో...

## సుడానిధులతో డ్రైనేజీ పనులు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...)

ఈ పనుల పురోగతి సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానికులకు పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో వెంట జిల్లా కాంగ్రెస్ నాయకుడు పాకలపాటి శేషగిరి, మాజీ కార్పొరేటర్ పాకలపాటి విజయనిర్మల, కాంగ్రెస్ పార్టీ 42వ డివిజన్ అధ్యక్షుడు గౌస్,షాదిఖానా డైరెక్టర్ సమద్,డివిజన్ నాయకులు షౌకత్,పర్వీన్ తదితరులు ఉన్నారు.

## విద్య, వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట




(మొదటి పేజీ తరువాయి...)

శుభకార్యాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కొత్తూరు పాలకవర్గం అయిన పుడు శ్రీనివాసరావు, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు,స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అయోధ్య నుంచి బాలరాముడు పంచ లోహ విగ్రహం

(మొదటి పేజీ తరువాయి...)



పంచలోహ విగ్రహం ను గురువారం తీసుకొచ్చారు. ఆ విగ్రహం తో మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలరాముడు విగ్రహం ను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసశర్మ మాట్లాడారు....తాను తెలుగు రాష్ట్రాల భక్తులకు నిత్య అన్నదానం ను నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. అయోధ్య లో నూతనగా నిర్మించనున్న దేవాలయం లో రామదాసు విగ్రహం తో పాటు, అన్నమయ్య, త్యాగరాజు విగ్రహాల ను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో దేవాలయాలు సంచరిస్తున్నట్లు 'తెలిపారు. అయోధ్య లో నిత్య అన్నదానం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మందిరం అర్చకులు సౌమిత్రి రమేష్, బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో తెలంగాణ సమస్యలపై మంత్రి తుమ్మల వినతులు

(మొదటి పేజీ తరువాయి...)

దూరంలోనే ఉందని తెలిపారు. అందువల్ల ఈ గ్రామాలను తెలంగాణలో విలీనం చేయడం వల్ల ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు. అలాగే జూలై 2024లో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పెద్దవాగు సాగునీటి ప్రాజెక్టు శాశ్వత పునరుద్ధరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన వాటా నిధులను విడుదల చేయాలని చంద్రబాబు నాయుడును తుమ్మల కోరారు. ఈ ప్రాజెక్టు పునరుద్ధరణకు సుమారు రూ.92.20 కోట్ల వ్యయం అవుతుందని తెలిపారు.ఇంకా ఆయిల్ పామ్ తాజా గెలలకు (Fresh Fruit Bunches) టన్నుకు కనీసం రూ.25,000 ధరను హామీ ఇవ్వాలని తుమ్మల కోరారు. ఈ డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం వద్ద ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా చింతలపూడి, దమ్మపేట మీదుగా వెళ్లే భద్రాచలం–ఏలూరు రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని తుమ్మల విజ్ఞప్తి చేశారు.అమిత్ షా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి తెలంగాణ తరపున ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ కార్యదర్శి తాళ్లూరి వేణు పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబర్ 28,29,30తేదీల్లో ఖమ్మం లో జరిగే అఖిలభారత మహాసభలకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ యం యఫ్ గోపీనాథ్ కార్యదర్శి తాళ్లూరి వేణు తెలిపారు.గురువారం స్థానిక ఎన్జీవో హాలులో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు.దేశంలోని పంజాబ్, హర్యానా, పశ్చిమ బెంగాల్,ఉత్తర ప్రదేశ్,బీహార్,జార్ఖండ్, ఒరిస్సా, అస్సాం,ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా తదితర 16 రాష్ట్రల నుండి సుమారు 500మంది రైతుకూలీ ప్రతినిధులు ఖమ్మం సభల్లో పాల్గొంటారని తెలిపారు.మహాసభల్లో ప్రసిద్ధ వ్యవసాయ రంగనిపునులు,శాస్త్ర వెత్తలు,బుద్ధిజీవులు, ప్రజాస్వామ్య మేధావులు పాల్గొంటారనితెలిపారు.ఆఖిలబారత రైతు కూలీ సంఘం మహాసభలు ప్రారంభం రోజున సెప్టెంబర్ 28న ఖమ్మం పట్టణంలో రైతుకూలీ లతో పెద్ద ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు.రైతుకూలీలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు,జలవనరుల కల్పన,రైతు పంటల గిట్టుబాటు ధర,వ్యవసాయ చట్టాల్లో ఉన్న డొల్లతనం ,రైతు బీమా,రైతు రుణ మాఫీ,తదితర అంశాలపై చర్చలు మహాసభల్లో జరుగుతాయని తెలిపారు.ఖమ్మంలో జరిగే అఖిలభారత రైతు కూలీ మహాసభలకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు.16నెలలుగా డిల్లీ లో జరిగిన రైతు ఉద్యమం, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్పోరేట్ అనుకూల వ్యవసాయ సాగుచట్టాలను మోడీ ప్రభుత్వం వెనక్కు తీసుకున్నప్పటికీ దొడ్డి దారిన తిరిగి అమలు జరిపే కుతంత్రంకు కేంద్రం పాల్పడుతుందని అన్నారు.రైతుల గీట్టుబాటు ధర కోసం స్వామి నాదన్ కమీషన్ సిఫార్సులు అమలు జరపాలని,రైతులకు ఎరువులు పంపిణీలో సంక్లిష్టత తొలగించాలని కోరారు. ఈ సమావేశంలోఅఖిలబారత రైతుకూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.కోటేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ రైతుకూలీ సంఘం ఏర్పాటు,మహాసభలు చారిత్రక ప్రాధాన్యత వివరించారు.ఈసమావేశంలో రైతుకూలీ సంఘం రాష్ట్ర అద్యక్ష ,ప్రధాన కార్యదర్శులు మామిడాల భిక్షపతి,మండల వెంకన్నతదితరులు ప్రసంగించారు .ఆహ్వానం సంఘం తరపున ప్రముఖ రచయిత ఎన్.తిర్మల్, స్పర్ష అద్యయన వేదిక బాష్కర్,న్యాయవాదులు బిచ్చాల తిరుమల రావు,,విప్లవ కుమార్,సి.బాబూరావు,యస్.పూర్ణ చందర్ రావు, రాష్ట్ర రైతుకూలీ సంఘం నాయకులు బండారిఐలయ్య, బజ్జూరి వెంకటరామి రెడ్డి, ప్రకాష్, రాజేంద్ర ప్రసాద్,గిరి,ఖాశీం సుదర్శ న్ మోహన్ రావు, జానకి సంగక సరస్వతి తదితరులు పాల్గొన్నారు.అఖిలబారత రైతుకూలీ సంఘం మహాసభలు జయప్రదం చేయడానికి ఖమ్మం జిల్లా,పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

- **జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించిన డిసిసి అధ్యక్షులు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న , సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జయంతిని యావత్ భారతదేశ ప్రజలు సద్భావనా దివస్ గా జరుపుకుంటున్నామని" తెలిపారు. దేశంలో మత సామరస్యం, శాంతిని కాపాడటానికి రాజీవ్ గాంధీ పడిన తపన, భారతదేశంలో కంప్యూటర్లు, టెలికాం రంగం అభివృద్ధికి ఆయన తీసుకువచ్చిన ఆధునిక విధానాలు చిరస్మరణీయమన్నారు. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించడం ద్వారా రాజకీయాలలో యువత భాగస్వామ్యానికి బాటలు వేశారని, స్థానిక స్వపరిపాలన బలపడటానికి, మహిళలకు రిజర్వేషన్లు కల్పించడానికి ఆయన చేసిన చట్ట సవరణలను కొనియాడారు. మనమందరం వారి ఆశయాలను కొనసాగించడానికి వారు చూపిన బాటలో నడవాలని, అదే మనం వారికిచ్చే ఘన నివాళి అని అన్నారు.అదే విధంగా రేపు ది 21-08-2026 న మధ్యాహ్నం 02.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో సర్ ఫేజ్ 2 పై, మండల, పట్టణ , గ్రామ కమిటీల నియామకంపై కార్యాచరణ నిమిత్తం మండల, పట్టణ అధ్యక్షులతో, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులతో సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, విప్లవకుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కిలారు అనిల్ కుమార్, బచ్చలకూర నాగరాజు,కొట్టే రాజశేఖర్, బండి మాధవరావు, గాదెల ఝాన్సీ,దామా స్వరూప,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, ఏలూరి రవికుమార్,వేల్పుల మురళి,కొంటెముక్కల నాగేశ్వరరావు,కిలారు రమణ,కరుణాకర్ రెడ్డి , యాసిన్ నగర కాంగ్రెస్ నాయకులు దోన్ వాన్ వెంకట్రావు నాయక్, రజి భాయ్,బబ్బూరి నరేందర్,కందుల శ్రీనివాస్,చల్లా ప్రతిభారెడ్డి, పర్వత శ్రీనివాస్,రమణ,నారపోగు సుదర్శన్ ,పంది రాజు గౌడ్, నల్లమోతు రవి, ఆసిఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**పాలేరు ఆర్.సీ ఆగస్టు 20 ప్రజా జ్యోతి** ఉద్యోగుల దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీ జీ.ఈ.జె.ఎ.సీ కూసుమంచి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నాయకన్ గూడెం కాంప్లెక్స్ సమావేశంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు శీలం ఆంజనేయులు, మండవ నరసయ్య, బెల్లంకొండ నరసింహారావు, కృష్ణవేణి, నాగలక్ష్మి తదితరులు మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు:2వ పీ ఆర్.సీ వెంటనే అమలు చేయాలి.6 పెండింగ్ డీ.ఎలను వెంటనే విడుదల చేయాలి. సీ.పీ.ఎస్ రద్దు చేసి OPS ఓ.పీ.ఎస్ ను పునరుద్ధరించాలి.GO-25ను సవరించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలి.NEW EHS ను సక్రమంగా అమలు చేయాలి.ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలి.అలాగే ఆగస్టు 27న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే సెప్టెంబర్ 10న హైదరాబాద్ లో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ మహాధర్నాకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



# హత్యకు గురైన ప్రధానోపాధ్యాయురాలు రూపారెడ్డి మృతికి సాయి మెరిట్ హైస్కూల్ సంతాపం

**ముదిగొండ ఆగస్టు 20(ప్రజా జ్యోతి )** నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రూపారెడ్డి దారుణ హత్యకు గురైన ఘటన పట్ల ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మృతికి సంతాపంగా పాఠశాలలో మౌనం పాటించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కందుల శంకరయ్య మాట్లాడుతూ, గురువు అంటే కేవలం





పాఠాలు బోధించే వ్యక్తి కాదు.విద్యార్థుల జీవితాలకు దిశానిర్దేశం చేసే మార్గదర్శి. అలాంటి ఉపాధ్యాయురాలు దారుణ హత్యకు గురికావడం అత్యంత బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, వారికి గౌరవంతో పాటు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సత్ప్రవర్తన, మానవీయ విలువలు, ప్రేమాభిమానాలు, నిగ్రహం, తప్పు—ఒప్పుల మధ్య తేడా వంటి విషయాలను చిన్ననాటి నుంచే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి నేర్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "గురువును గౌరవించే సంస్కృతిని కాపాడుకోవడం ద్వారా మాత్రమే మంచి సమాజాన్ని నిర్మించగలం. గురువుకు రక్షణ కల్పించడం అంటే సమాజ భవిష్యత్తును కాపాడుకోవడమే" అన్నారు.అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, వాటి వల్ల కలిగే అనర్థాలపై ఇతరులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జేఏసీ పోరాటాలను విజయవంతం చేయండి

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ**



**బోనకల్, ఆగస్టు 20(ప్రజా జ్యోతి ):**జేఏసీ పోరాటాలను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ అన్నారు.ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యల పరిష్కారానికై యుఎస్పిసి బోనకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై జేఏసీ ఇచ్చిన పోరాట కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 27వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ లోకాన్ని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా జేఏసీతో చర్చలు జరిపి గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ డిఏలను విడుదల చేయాలని , సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని, బీసీ వెల్ఫేర్ పాఠశాల సమయసారణిని మార్చాలని, కేర్ టేకర్స్ ను నియమించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దాబాబు, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, టిపిటిఎఫ్ నాయకులు యాకూబ్ పాషా, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జల్లా కోటయ్య, మండల కార్యదర్శులు వి రామారావు, కే సురేష్, ఏ నాగేందర్, యు గంగాభవాని, బి. నిర్మల, అరుణ కుమారి, రేఖం శీను, కృష్ణ ప్రసాద్, శ్రీరామారావు, జి శ్రీనివాసరావు, యోహన్, పద్మావతి సుధా, కీర్తి, వసంత రాణి, ఉప శ్రీ, విజయలక్ష్మి, శ్రీ లక్ష్మి వెంకటలక్ష్మి, ఎల్ శ్రీనివాసరావు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనవి

**మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు.**



**నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రజా జ్యోతి :**మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరవలేనివని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్న పూసల సీతారాములు



అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో గురువారం రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దేశ ఆర్థిక మరియు సాంకేతిక వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. దేశ ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఆయన లేని లోటు దేశానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రాయపూడి నవీన్, యం.వెంకన్న, నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, పొన్నగాని రాంభాస్కర్, కోడిరెక్క వినోద్, లక్కం ఏడుకొండలు, అనంతు సత్యనారాయణ, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, కడియాల నరేష్, సీ.హెచ్.వెంకటేష్, రంగయ్య, కాశిబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


## ప్రశాంతంగా మండల సమీక్షా సమావేశం



కారేపల్లి ఆగస్టు 20, ప్రజా జ్యోతి: సింగరేణి మండల స్థాయి సమీక్ష సమావేశంసింగరేణి మండల పరిషత్ సమావేశ మందిరములో గురువారం ఎంపీడీవో బి. పద్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల ప్రత్యేక అధికారి ప్రమీల హాజరైనారు.ఈ సమావేశంలో మండల శాఖలకు చెందిన అధికారులు తమ శాఖాకు సంబందించిన నివేదికలు ప్రవేశపెట్టె సమయంలో సర్పంచ్లలు అడ్డుతగులుతూ అధికారులను నిలదీశారు. సమావేశానికి హాజరైన సర్పంచులు మా గ్రామాలలో వర్షాకాలం వల్ల గ్రామీణ రోడ్లు బురదమయమై ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అందుకు గ్రావలతో తాత్కాలికంగా రోడ్లు వేస్తుంటే వాటికి బిల్లులు చేయమని అధికారులు తెలుపుతున్నారు, మేము గ్రామాలలో ప్రజల సమస్యలు తీర్చలేక పోతున్నాము, అందుకు అధికారులు సహకరించి మాకు బిల్లులు చేయాలని, గ్రామాలలో మొదటి విడత ఇందిరమ్మ బిల్లులు రాక లబ్ధిదారులు అనేక ఇబ్బందులు గురవుతున్నారనీ అందరూ మూకుమ్మడిగా అడగడంతో మండల స్పెషల్ అధికారి ప్రమీల కలగజేసుకొని మీ సమస్యలను జిల్లా అధికారులకు తెలియపరచి పరిష్కారం అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని ఆమె తెలిపారు.విద్యుత్, హౌసంగ్, ఇరిగేషన్ శాఖలకు చెందిన ఏఈలు మాట్లాడుతున్న సమయంలో గాదెపాడు సర్పంచ్ బి.రంజీత్ కుమార్, బాగ్యన గర్ తండా సర్పంచ్లతో పాటు మరికొంతమంది సర్పంచ్లు సమస్యలపై నిలతీశారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇంటిబిల్లులు చెల్లింపులో లబ్ధిదారులు తీవ్రిబ్బందులు పడుతున్నారనీ, సర్పంచులు తెలిపారు. దీంతో ఎంపీడీవో పద్మా జో క్యం చేసుకుని మండలంలో హౌసింగ్ అధికారులు తక్కువగా ఉన్నారని, ఉన్న అధికారులు తమ విధులు సక్రంగానే నిర్వర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక అధికారి ప్రమీలమాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు మండలంలోని అర్హులైన వారందరికి అందిలేచూడాలన్నారు. సర్పంచ్లు సంబంధిత శాఖలకు చెందిన వారితో సామరాస్యంగా ఉంటు సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీప్యూటి తహసీల్దార్ పి.కృష్ణయ్య, ఎంపీవో,ఎం. రవీంద్రప్రసాద్, సీడీపీవో, కె.ఉమా, వివిధ మండల శాఖ అధికారులు, సర్పంచులు, కార్యాలయ సిబ్బంది తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఎ 4 యోగ అకాడమీ -ఆరోగ్యకరమైన జీవనశైలికి సులువైన మార్గం






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేటి వేగవంతమైన జీవితంలో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం,బరువు తగ్గడం అత్యంత ముఖ్యమైనవిగా మారాయి. వీటికి సహజ సిద్ధమైన పరిష్కారాన్ని అందిస్తోంది ఎ 4 యోగ అకాడమీ . ఖమ్మంలోని ఆర్టీవో ఆఫీస్ సమీపంలో అందుబాటులో ఉన్న ఈ అకాడమీ ద్వారా ఆరోగ్యం హెల్త్ , సంపద , వెల్త్ విజయం సక్సెస్ పొందేందుకు శిక్షణ ఇ స్తున్నారు.బరువు తగ్గేందుకు ప్రత్యేక శిక్షణయోగా సాధన ద్వారా శరీర బరువు ను సులభంగా తగ్గించుకోవచ్చని అకాడమీ నిర్వాహకులు తెలియజేస్తున్నారు.**పురుషులకు:** 100 కిలోల బరువు ఉన్నవారు సైతం క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా 80 కిలోలకు బరువు తగ్గే అవకాశం ఉంది.**మహిళలకు:** 85 కిలోల బరువు నుంచి 65 కిలోల వరకు సులభంగా తగ్గి, నచ్చిన శారీరక రూపకల్పనను పొందవచ్చు. ఫేస్ యోగా ,సహజ సిద్ధమైన మెరుపుఎలాంటి కాస్మెటిక్ క్రీమ్స్ లేదా కెమికల్స్ ఉపయోగించకుండా కేవలం ఫేస్ యోగా ద్వారా ముఖ సౌందర్యాన్ని పెంపొందించుకోవచ్చు.**చర్మం నిగారింపు:** ముఖంలో సహజ కాంతి పెరుగుతుంది.**ముడతల తగ్గింపు:** వయస్సు సంబంధిత ముడతలు తగ్గుతాయి.**ఆకృతి మెరుగు:** ముఖ ఆకృతి స్పష్టంగా మారి అందంగా కనిపిస్తుంది.యవ్వన **రూపం:** యవ్వనంగా, ఉత్సాహంగా కనిపించేందుకు దోహదపడుతుంది.

**సంప్రదించవలసిన వివరాలు:**
**చిరునామా: ఆర్టీవో ఆఫీస్ సమీపంలో, ఖమ్మం.**
**ఫోన్ నంబర్లు:** 9392826263, 6303758746.

## పింఛన్ దరఖాస్తులను సత్వరమే ఆన్లైన్ లో నమోదు చేయండి



**నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రజా జ్యోతి:**ఫింఛన్ కోసం వచ్చిన దరఖాస్తు లను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. వివిధ పంచాయతీల నుంచి వచ్చిన దరఖాస్తుల పై పంచాయతీ కార్యదర్శుల తో చాంబర్లో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... మండలం లోని ఆయా గ్రామాల నుంచి వచ్చే. ప్రతీ దరఖాస్తు ను వెంటనే ఆన్లైన్ చేయించాలని సూచించారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించాలని ఆదే శించారు. ఫింఛన్ ల కోసం దరఖాస్తు లు చేసుకోవాలని ప్రజలకు వివరించాలని సూచించారు. ఆన్లైన్ నమోదు లో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఈ నెల చివర వరకు దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలను అప్రమతం చేయాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారికి ఘనంగా బోనం సమర్పన

**బిఆర్ఎస్ నాయకురాలు ఉబ్బలపల్లి నిరోషా**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గురువారం బిఆర్ఎస్ నాయకురాలు ఉబ్బలపల్లి నిరోషా కుటుంబ సమేతంగా తల్లి ముత్యాలమ్మ కు స్వయంగా తానే బోనం ఎత్తి అమ్మవారికి నిష్టతో సమర్పించారు.ప్రజల సంక్షేమం కోసం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సంతోషంగా నిండు నూరేళ్లు జీవించాలని అమ్మ వారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు.

**అమ్మవారి ఆశీస్సులు:** నమ్ముకున్న భక్తులకు ఎలాంటి కష్టం రాకుండా,అమ్మ వారు సర్వవేళలా రక్షణగా నిలిచి ఆదుకోవాలని ఆమె ప్రత్యేక పూజలు చేశారు. ఆపదలు తొలగాలని కాంక్ష: ప్రజలపై దేవత కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, అందరికీ సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయులను రక్షించుకోవాలి

**శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ డైరెక్టర్ సూర్యనారాయణ**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** నల్గొండలోని ఒక ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి ని విద్యార్థులే అత్యంత దారుణంగా హత్య చేయడం తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసిన విషాదకర సంఘటనని మండల పరిధిలోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ సెక్రెటరీ భట్ల పెనుమర్తి సూర్యనారాయణ రావు విచార వ్యక్తం చేశారు ఈ దుర్ఘటన నేపథ్యంలో శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు రెండు నిమిషాలు మౌనం పాటించి, రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్లకార్డులు ధరించి ఉపాధ్యాయులను రక్షించాలి ఉపాధ్యాయులపై దాడులను అరికట్టాలి ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలి అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ భట్ల పెనుమర్తి సూర్యనారాయణ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నేటి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, మానవీయతను నేర్పించే ఉపాధ్యాయుల భద్రతకు సమాజం, తల్లిదండ్రులు, ప్రభుత్వం కలిసి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఉపాధ్యాయులకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు సరైన మార్గనిర్దేశం చేసే వ్యవస్థ బలహీనపడుతుందని, ఇది సమాజాన్ని అంధకారంలోకి నెట్టే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అజ్మీర వీరన్న జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్, మంగళం కంపెనీ డైరెక్టర్ రాజేందర్, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు.**





**కారేపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని భిక్య తండా గ్రామానికి చెందిన గిరిజన యువ నాయకుడు, మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ శాలువా కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కారేపల్లి లో మంగళం కంపెనీ డైరెక్టర్ రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండల ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో సీనియర్ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాస్ రావు, తోటకూరి శ్రీనివాసరావు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, సర్పంచ్ లు బానోత్ రాందాస్, బానోత్ హీరలాల్, భూక్య లక్ష్మణ్, నాయకులు హన్మకొండ రమేష్, జవ్వాజి శ్రీను, పిల్లి వెంకటేశ్వర్లు, భూక్య రాంకిషోర్ నాయక్, గుగులోత్ హారు, బానోత్ కోటి, నాగేంద్ర, హరి, కుమార్, జూలూరుపాడ్ నాయకులు బాధవత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు .

# కారేపల్లిలో ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి





**కారేపల్లి, ఆగస్టు 20 ప్రజా జ్యోతి:** దివంగత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్లో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక వినాయక ఫెర్టిలైజర్ షాప్ వద్ద కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల వేసి నివాళ్ళర్పించి నారు. ఈ సందర్భంగా తోటకూరి రాంబాబు, నాయకులు ఇమ్మడి తిరుపతి రావులు వేరువేరుగా మాట్లాడుతూ... భారత దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి,ఇండియా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీ దే అని అన్నారు. ఆయన భారత దేశంలో ప్రవేశపెట్టిన టెక్నాలజీ రంగంతో నేడు దేశం ఎంతో అభివృద్ధి చెందింది ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసే విధంగా దేశాన్ని అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కిందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలు సాధించే వరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని వార న్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మేదరి వీర ప్రతాప్ ధోని, భానోత్ హీరాలాల్, కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, సురేంద్ర మనియార్, అడప పుల్లారావు, పోలగాని శ్రీనివాసరావు, షంషీద్దిన్, ఎండి. అనీఫ్, ఎండి యాకూబ్, గుడిపూడి తిరుమలరావు, ఆదేర్ల రాములు, మీసేవ సక్రు, దారావత్ వినోద్ కుమార్,మల్లెల నాగేశ్వరావు, మల్లేష్, పాలిక వీరయ్య,కేతిమల సుధాకర్, ఆవుల సాగర్,ఆదేల శ్రీను,రాబోతు కోటయ్య, తురక రవి, ముత్తయ్య, ఆరేళ్ల నర్సయ్య,దుర్గా,అనీల్, పబ్బుల శేషయ్య,ఇదిగాని శ్రీ ను, తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నరసింహారావు మృతి బాధాకరం

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ**



**కారేపల్లి, ఆగస్టు 20, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి కి చెందిన భవనాసి నరసింహారావు (70) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ నరసింహారావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితమే నరసింహారావు సతీమణి లక్ష్మి మృతి చెందారని,ఆ విషాదం నుంచి కోలుకోకముందే నరసింహారావు మృతి చెందడం అత్యంత బాధాకరమని కుటుంబానికి తీరనిలోటని ఆయన అన్నారు.నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ మేదర వీర ప్రతాప్ టోనీ, ముక్క సీతారాములు, షేక్ బందేల్లి, పాసిని నాగేశ్వరరావు, ఇమ్మడి తిరుపతిరావు, షేక్ తాజుద్దీన్, నల్లబెల్లి ప్రతాప్, బట్టు రామ, మోతిలాల్, సుశీల తదితరులు ఉన్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## రూపారెడ్డి హత్య కు నిరసన ర్యాలీ




**నేలకొండపల్లి, ఆగస్టు 20 ప్రజా జ్యోతి :** నల్లగొండ స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య కు గురువారం నిరసనగా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ప్రవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడారు...ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. హత్య కు నిరసనగా శుక్రవారం పాఠశాల లను బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కనపర్తి నాగేశ్వరరావు, మిక్కిలి జోసెఫ్, మరియప్రసాద్, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పట్టు పురుగుల ఆరోగ్య పరిరక్షణకు పరిశుభ్రత, క్రిమిసంహారక చర్యలు కీలకం: శాస్త్రవేత్తలు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** పట్టు పురుగుల పెంపకంలో పరిశుభ్రతతో పాటు శాస్త్రీయ పద్ధతుల్లో క్రిమిసంహారక చర్యలు చేపట్టడం ద్వారా వ్యాధులను నివారించి, నాణ్యమైన పట్టు ఉత్పత్తిని సాధించవచ్చని శాస్త్రవేత్తలు పట్టు రైతులకు సూచించారు. మేరా రేషమ్ మేరా అభిమాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా కేంద్ర పట్టు మండలి, బెంగళూరు, తెలంగాణ రాష్ట్ర సెరికల్చర్ శాఖ ఆధ్వర్యంలో చొప్పకట్లపాలెం గ్రామంలో గురువారం పట్టు పురుగుల పెంపకంలో పరిశుభ్రత, క్రిమిసంహారక చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 40 మంది పట్టు రైతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర పట్టు మండలి, బెంగళూరు సీనియర్ సైంటిస్ట్ డా. జి. సుబ్రహ్మణ్యం రైతులకు పట్టు పురుగుల పెంపక గదులు, పరికరాలు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన ఆవశ్యకతను వివరించారు. వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు సరైన విధానంలో క్రిమిసంహారక చర్యలు చేపట్టాలని, పట్టు పురుగుల పెంపకంలో ప్రతి దశలో సాంకేతిక సూచనలు పాటించాలని సూచించారు.రైతులు ఆధునిక సెరికల్చర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆరోగ్యకరమైన పట్టు పురుగులను పెంచడంతో పాటు దిగుబడి, నాణ్యతను మెరుగుపరుచుకోవచ్చని అధికారులు తెలిపారు. మేరా రేషమ్ మేరా అభిమాన్ 2.0 ద్వారా క్షేత్ర స్థాయిలో రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేసేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, సెరికల్చర్ ఆఫీసర్ కామేశ్వరరావు, అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ దేవరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు






# అధికారులను నిలదీసిన బీఆర్ఎస్ సర్పంచులు

**కల్లూరు మండల సర్వ సభ్య సమావేశంలో సమస్యలపై ప్రశ్నల వర్షం**





**కల్లూరు, ఆగస్టు 20 : ప్రజా జ్యోతి** కల్లూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం వాడి వేడిగా సాగింది. మండలంలోని వివిధ శాఖల అధికారుల పనితీరు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై బీఆర్ఎస్ కు చెందిన సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ప్రశ్నలు సంధించడంతో సమావేశం అట్టుడికింది. గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ప్రజాప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

**వైద్య శాఖ పై గోకవరం సర్పంచ్ ప్రశ్నలు...**

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా? వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారా? ప్రజలకు అవసరమైన మందులు, వైద్య సేవలు అందుతున్నాయా? అనే అంశాలపై ప్రశ్నలు సంధించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.

**విద్యాశాఖ పై లింగాల సర్పంచ్ గళం...**

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను లింగాల సర్పంచ్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు విద్యార్థులకు మౌలిక వసతులు ఉపాధ్యాయుల అందుబాటు పాఠశాలల నిర్వహణ తదితర అంశాలపై అధికారులను ప్రశ్నించారు విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో జాప్యం తగదు అన్నారు. అంగన్వాడీ కేంద్రాలపై నిలదీత గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు చిన్నారులు గర్భిణులు బాలింతలకు అందుతున్న సేవలపై కూడా సర్పంచులు ప్రశ్నలు సంధించారు కొన్ని కేంద్రాల్లో నిద్రవుతున్న సమస్యలను అధికారుల వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు.

**ప్రైవేటు పాఠశాలలపై విమర్శలు...**

ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడుతున్న అంశాన్ని కూడా ప్రస్తావించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే పాఠశాలలపై అధికారులు పర్యవేక్షణ పెంచాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు.

**అధికారుల పని తీరుపై అసంతృప్తి...**

మండలంలోని వివిధ శాఖల అధికారులు గ్రామాల సమస్యలపై మరింత బాధ్యతాయుతంగా స్పందించాలని ప్రజాప్రతినిధులు కోరారు సమావేశాలకు అధికారులు సమాచారం లేకుండా రావడం గత సమావేశాల్లో ప్రస్తావించిన సమస్యలపై తీసుకున్న చర్యలను స్పష్టంగా వివరించకపోవడం వంటి అంశాలపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇచ్చి వాటి పరిష్కారానికి కదుపుతో కూడిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సర్వసభ్య సమావేశం ప్రజల సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలు చూపి వేదికగా ఉండాలని రాజకీయాలక అతీతంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ అధికారులు ఎంపీడీవో చంద్రశేఖర్ తాహశీల్దార్ బ్రహ్మేశ్వర రావు, సిడిపిఓ నిర్మల జ్యోతి, విద్యాశాఖ అధికారి పద్మ, వైద్యులు రమాకాంత్, తబ్బుషమ్, విద్యుత్ శాఖ ఏఈ లు, అంగన్వాడి సూపర్వైజర్లు, జిపిఓ లు, సెక్రటరీలు మరియు కల్లూరు మండల బిఆర్ఎస్ సర్పంచులు వేము కృష్ణ, జినుగు శ్రీనివాసరావు, కోలేటి శ్రీనివాసరావు, కంచపోగు సుజాత, గుగులోతు శ్రీనివాసరావు, చిన్ని కృష్ణయ్య, కట్టా పద్మ అజయ్ కుమార్, కాంగ్రెస్ సర్పంచులు భూక్య రవీంద్ర నాయక్, కీసర నిర్మల మోహన రెడ్డి, దేవవరపు నాగమణి, మాలోతు ఉమారాణి, శీలం కోటేశ్వరి, ప్రభుత్వ అధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి పొంగులేటి**



**కల్లూరు, ఆగస్టు 20 : ప్రజా జ్యోతి** మాజీ ప్రధానమంత్రి భారతరత్న ఆధునిక భారత నిర్మాత స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం కల్లూరు మండలం నారాయణపురంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామంలో నాయకులు కార్యకర్తలు నడుమ కేకు కట్ చేసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలను నాయకులు కార్యకర్తలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్లు బీరవల్లి మాధవ్, దాసరి సుధారాణి, ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, మండల కాంగ్రెస్ నాయకులు కె. వెంకటేశ్వరరావు, లేళ్ల అప్పిరెడ్డి, నోటి కృష్ణారెడ్డి, పెద్ద బోయిన శ్రీనివాసరావు, దారావత్ రవికుమార్, రవి, నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**వేంసూరు ఆగస్టు 20 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుచ్చకాయల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచులు కనమాల ఆంధ్రయ్య, యండి పక్రుద్దీన్, పొట్లపల్లి శ్రీదేవి భాను, పెద్దగౌన్ల ధర్మారావు, కనమతిరెడ్డి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి యర్రా సత్యనారాయణ, ఒగ్గు కరుణాకర్ రెడ్డి, వంట్ల చంటి, వైస్ సర్పంచులు మందపాటి వెంకటరెడ్డి, గన్నేణు సురేష్, మందపాటి రాఘవ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు నాగులు, మట్టా ప్రసాద్, మాజీ సర్పంచులు మేడా వెంకటేశ్వరరావు, ఈశ్వరాచారి, దాసరి కృష్ణారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.అలాగే జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి పుల్లారావు, ఒగ్గు సత్యనారాయణరెడ్డి, గొర్ల మాధవరెడ్డి, రామిరెడ్డి, మల్లెలి నరసింహస్వామి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కట్టా అశోక్, బీసీ నాయకులు శివ, లచ్చన్నగూడెం గ్రామ శాఖ నాయకులు మారేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**సత్తుపల్లి ఆగస్టు20(ప్రజా జ్యోతి)** స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పట్టణంలోని మెయిన్ రోడ్ లో, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి,ఆయన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మట్టా మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ప్రధానమంత్రి చేశారని,ఆయన పదవి చేపట్టిన తర్వాత విద్య,ఉపాధి, సాంకేతిక విజ్ఞానంపై ఆసక్తి చూపారని, ఆ మహనీయుడు జీవితాన్ని పూర్తిగా కాకుండా ముగించటం,బాధాకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,కాంగ్రెస్ అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా కూసుమంచిలో కొవ్వొత్తుల ర్యాలీ

**ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల భారీ నిరసన**

**ఆగస్టు 21న ప్రైవేటు విద్యాసంస్థల బంద్ కు టీ.ఆర్.ఎస్.మ్.ఎ పిలుపు**



**పాలేరు ఆర్.సీ ఆగస్టు20 ప్రజా జ్యోతి** నల్గొండలో ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యకు నిరసనగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపులో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతురాలు రూపారెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

కూసుమంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తూ హత్యను తీవ్రంగా ఖండించారు. విద్యా రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిపై జరిగిన దారుణ ఘటన సభ్య సమాజాన్ని కలచివేసిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**విద్యా రంగంపై దాడిని ఖండించాలి....**

కూసుమంచి గ్లోబల్ రెయిన్బో విద్యాసంస్థల అధినేత మహమ్మద్ ఇర్షాద్ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన నిరసన సభలో పలువురు విద్యాసంస్థల ప్రతినిధులు మాట్లాడారు. ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్య అత్యంత దారుణమైన ఘటన అని, విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే ఉపాధ్యాయుల భద్రతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.నాయకన్ గూడెం,చందన విద్యాసంస్థల కరస్పాండెంట్ నాగార్జున మాట్లాడుతూ, ప్రిన్సిపాల్ రూపారెడ్డి హత్యను సభ్య సమాజం ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బందికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యా సంస్థల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**40 మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయుడి శ్రమ...**

కూసుమంచి విజన్ స్కూల్ కరస్పాండెంట్ అజారుద్దీన్ మాట్లాడుతూ, ఒక ఉపాధ్యాయుడు తన సొంత బిడ్డల భవిష్యత్తు కోసం మాత్రమే కాకుండా తరగతి గదిలోని 40 మంది విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తాడని అన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ఎంతో బాధ్యతతో పనిచేస్తారని, అలాంటి ఉపాధ్యాయుల భద్రతకు సమాజం, ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.ఉపాధ్యాయులపై, విద్యా సంస్థల్లో పనిచేసే సిబ్బందిపై దాడులకు తావు లేకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. రూపారెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఆగస్టు 21న విద్యాసంస్థల బంద్...**

టీ.ఆర్.ఎస్.మ్.ఎ పిలుపులో భాగంగా ఆగస్టు 21న ప్రైవేటు విద్యాసంస్థల బంద్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. హత్యకు నిరసనగా విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాలయం ప్రిన్సిపాల్ కొక్కిరేణి సీతారాములు, విద్యా వికాస్ కరస్పాండెంట్ సోనీ శేఖర్ ,కూసుమంచి జేవిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి, గ్లోబల్ రెయిన్ బో స్కూల్ ఇన్చార్జిస్ జాహ్నవి పాపారావు గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్, పాలేరు వివేకానంద విద్యనికేతన్ కరస్పాండెంట్ జగన్, స్కూల్ ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- బేతుపల్లి రెవెన్యూ గ్రామంలో ఇప్పటికే 6 వేల ఎకరాల భూ రీ సర్వే పూర్తి
- రీ సర్వేలో రైతుల అభ్యంతరాలు పరిష్కరించిన తర్వాతే తుది హక్కుల నమోదు
- వ్యవసాయ భూములకు వెళ్లే దారులను పరిరక్షించాలి.. దారులకు పట్టాలు ఇవ్వొద్దు
- చెరువులను పరిరక్షించి అవసరమైన హద్దులు, రక్షణ చర్యలు చేపట్టాలి
- రీ సర్వే అనంతరం 30 రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ.. ఆ తర్వాత ఆధార్ తరహాలో భూధార్ కార్డులు
- వచ్చే ఏడాదిన్నరలో వ్యవసాయ భూములు, ఆబాది ఆస్తుల రీ సర్వే పూర్తి
- అక్రమంగా 22ఏ భూముల క్రమబద్ధీకరణకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు
- రాష్ట్రంలో భూ సమస్యలు లేని పరిస్థితి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం
- నారాయణపురంలో రైతులతో ముఖాముఖి, ప్రత్యేక అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి




**సత్తుపల్లి ఆగస్టు20(ప్రజా జ్యోతి)** రాష్ట్రంలోని రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే భూభారతి చట్టం లక్ష్యమని, రైతుల భూ హక్కులను పరిరక్షించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి, నిజాయితీతో పనిచేస్తోందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం సత్తుపల్లి మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో కడాస్ట్రల్, నాన్–కడాస్ట్రల్ గ్రామాల భూ రీ సర్వేపై నిర్వహించిన రైతుల ముఖాముఖి, ప్రత్యేక అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని భేతుపల్లి, రామానగరం, తాళ్లమడ, గంగారం, నారాయణపురం, రామగోవిందపురం, పాకాలగూడెం గ్రామాల పంచాయతీ ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .భూ రీ సర్వే ప్రక్రియ, భూ హక్కుల నమోదుపై తమకు ఉన్న సందేహాలు, సమస్యలను రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ భేతుపల్లి రెవెన్యూ గ్రామంలో గత 25 రోజులుగా సుమారు 6 వేల ఎకరాల భూ రీ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. భేతుపల్లి రెవెన్యూ గ్రామంలో మొత్తం 12,047 ఎకరాల భూమి ఉందని, మొత్తం భూమికి రీ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు. మిగిలిన మరో 6 వేల ఎకరాల భూమికి కూడా రీ సర్వే పూర్తి చేస్తామని తెలిపారు.రీ సర్వే సందర్భంగా రైతులకు ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు లేదా లోపాలు కనిపిస్తే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. రీ సర్వేలో ఏదైనా తప్పు జరిగితే రైతులు ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తే సరిదిద్దేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని స్పష్టం చేశారు.వ్యవసాయ భూములకు వెళ్లే దారులు తప్పనిసరిగా ఉండేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పొలాలకు వెళ్లే దారులకు పట్టాలు ఇవ్వొద్దని, దారులను రైతుల భూముల్లో భాగంగా నమోదు చేయొద్దని స్పష్టం చేశారు.రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేలా అవసరమైన అప్రోచ్ రోడ్లు, దారులను పరిరక్షించాలని సూచించారు. చెరువులను తప్పనిసరిగా పరిరక్షించాలని మంత్రి అన్నారు. చెరువులకు అవసరమైన హద్దులు, రక్షణ చర్యలు, కాంపౌండ్ నిర్మాణం వంటి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దులను కూడా స్పష్టంగా నిర్ధారించాలని సూచించారు. చెరువులను పరిరక్షిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. భేతుపల్లి రెవెన్యూ గ్రామంలో మొత్తం 12,047 ఎకరాల భూమి ఉండగా, సుమారు 2,026 ఎకరాలు అసైన్డ్ భూములుగా ఉన్నాయని ఇందులో సుమారు 980 ఎకరాలను పేదలకు అందించినట్లు చెప్పారు. ఇంకా సుమారు వెయ్యి ఎకరాల అసైన్డ్ భూముల్లో కొంతమంది రైతులు సాగు చేస్తున్నప్పటికీ వారికి పట్టాలు లేవని వివరించారు. అసైన్డ్ భూములకు సంబంధించిన పట్టాలు ఎక్కడా కోల్పోవని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన రైతుల హక్కులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులకు భూమిపై హక్కులు కల్పించే ప్రక్రియలో నిబంధనలకు అనుగుణంగా అన్ని అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిజంగా భూమిపై ఉన్న రైతులకు హక్కులు దక్కలేదని మంత్రి అన్నారు. భూములు లేని కొంతమందికి కూడా రైతుబంధు ప్రయోజనాలు అందిన పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. నాగార్జునసాగర్ పైలట్ ప్రాజెక్టు పరిధిలో నిర్వహించిన సర్వేలో సుమారు 3,400 వరకు నకిలీగా గుర్తించిన పట్టాదారు పాస్ బుక్‌లు బయటపడ్డాయని చెప్పారు. భూమి రైతులకు అత్యంత భావోద్వేగంతో కూడుకున్న అంశమని, ఇది రాజకీయ అంశం కాదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. నిజమైన రైతులకు భూ హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.బేతుపల్లి గ్రామం తనకు కొత్త కాదని మంత్రి అన్నారు. గ్రామంలోని భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు కూడా గ్రామంలోని సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూ రీ సర్వే నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి రైతు భూమికి ఖచ్చితమైన కోఆర్డినేట్లు, మ్యాప్ రూపొందించి, భూ హక్కులను నమోదు చేస్తామని చెప్పారు. రైతులు తుది టైటిల్స్ కోసం ఎదురుచూస్తున్నారని, రీ సర్వే పూర్తయిన తర్వాత ప్రక్రియను నిబంధనల మేరకు పూర్తి చేసి తుది హక్కులు అందజేస్తామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా భూ రీ సర్వే మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. వచ్చే ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీ సర్వేను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. రీ సర్వే పూర్తయిన తర్వాత 30 రోజుల పాటు రైతుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తామని మంత్రి తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, పరిష్కరించిన తర్వాతే తుది హక్కులను నమోదు చేస్తామని చెప్పారు. మనుషులకు ఆధార్ కార్డులు ఉన్నట్లుగా రైతుల భూములకు కూడా భూధార్ కార్డులు అందజేస్తామని తెలిపారు.రీ సర్వేలో ప్రతి రోజూ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం భేతుపల్లిలో కూడా ఇదే విధానంలో రీ సర్వే జరుగుతోందని తెలిపారు. రీ సర్వే సమయంలో కొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, రైతులు వాటిని అధికారుల దృష్టికి తీసుకువస్తే సరిచేసి తుది ప్రక్రియలో చేర్చుతామని అన్నారు. భూభారతి చట్టాన్ని తమ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం తీసుకువచ్చిందని, చిత్తశుద్ధి, నిజాయితీతో భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు, రైతులకు తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, నిజాయితీ ఏమిటో తెలుసని అన్నారు. గత ప్రభుత్వం ధరణికి సంబంధించి నిబంధనలు కూడా పూర్తిస్థాయిలో రూపొందించలేదని మంత్రి విమర్శించారు. భూభారతి చట్టానికి మాత్రం కేవలం మూడు నెలల్లోనే నిబంధనలు రూపొందించినట్లు తెలిపారు. భూభారతిచట్టం రైతులకు ఉపయోగపడేలా పనిచేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా తాను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తున్నానని చెప్పారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు త్వరలోనే వారికి మరోసారి బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. రైతులే తమకు అత్యంత ముఖ్యమని, రాష్ట్రంలో భూ సమస్యలు లేకుండా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొట్టి సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేసినా తాము పట్టించుకోబోమని మంత్రి అన్నారు. భూభారతి చట్టం రైతులకు ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో అమలును పరిశీలిస్తానని చెప్పారు.భూభారతి చట్టం రాబోయే ఎన్నికల్లో తమ ప్రభుత్వానికి ప్రజల తీర్పుకు రెఫరెండంగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు.కొంతమంది భూ ఆక్రమణదారులు అమాయక ప్రజలను అడ్డుపెట్టుకుని 22ఏ భూములను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి ఇలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే వారిపై చర్యలు ప్రారంభించామని తెలిపారు. సామాన్య ప్రజలను ముందు పెట్టి అక్రమంగా దోచుకున్న భూములను రెగ్యులరైజ్ చేసుకునేందుకు చేసే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫలించబోవని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలో పనిచేసి రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి భూ సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. స్థానిక నాయకులు దయానంద్ మాట్లాడుతూ ధరణి కారణంగా అనేక మంది రైతులు భూ సమస్యలను ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సత్తుపల్లి ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని చెప్పారు. ప్రతి రోజూ సుమారు 200 నుంచి 300 ఎకరాల వరకు భూ రీ సర్వే జరుగుతోందని, ఇప్పటి వరకు సుమారు 6 వేల ఎకరాల సర్వే పూర్తయిందని తెలిపారు. భవిష్యత్తులో మరో 6 వేల ఎకరాల భూమికి సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ధరణి సమయంలో భూములు లేని కొంత మంది కూడా నకిలీ పట్టాదారు పాస్‌బుక్‌లు పొందినట్లు గుర్తించామని, అర్హత లేని పాస్‌బుక్‌లను రద్దు చేసి వాటి ఆధారంగా పొందిన రైతుబంధు మొత్తాలను రికవరీ చేయాలని దయానంద్ కోరారు. భూ రీ సర్వేలో రైతులు రెవెన్యూ అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు.రైతులు మాట్లాడుతూ భూ రీ సర్వే పారదర్శకంగా జరుగుతోందని తెలిపారు. పొరుగు రైతుల సమ్మతితోనే భూముల హద్దులను నిర్ణయిస్తున్నారని చెప్పారు. భూములు ప్రొహిబిటెడ్ లిస్ట్‌లో ఉండటంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని, అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్‌బుక్‌లు జారీ చేసి సమస్యను పరిష్కరించాలని రైతులు మంత్రిని కోరారు. యెనుకట్లలోని 33 ఎకరాల చెరువును కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. చెరువును పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, చెరువును రక్షిస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. పొలాలకు వెళ్లే దారుల కోసం కొంతమంది సర్వే చేస్తున్నారని, ఆ దారులను పట్టాదారు పాస్‌బుక్‌లో భూమిగా నమోదు చేయకుండా చూడాలని కోరారు.కిష్టాపురం గ్రామంలోని సర్వే నంబర్ 263లో 721 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా, 811 ఎకరాలు పంపిణీ చేసినట్లు నమోదైందని రైతులు తెలిపారు. 90 ఎకరాల అదనపు కేటాయింపుపై విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డీఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



